నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# భద్రాద్రి కొత్తగూడెం

శనివారం 9 డిసెంబర్ 2023
SATURDAY, DECEMBER 9, 2023
BHADRADRI KOTHAGUDEM
పేజీలు : 8
PAGES




దమ్మపేట మండలం గణేశ్‌పాడులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సొసైటీ అధికారులు



# ధాన్యం కొనుగోళ్లకు రంగం సిద్ధం

## జిల్లాలో ప్రారంభమైన కొనుగోలు కేంద్రాలు

జిల్లాలో ధాన్యం కొనుగోళ్లకు పౌరసరఫరాల శాఖ అధికారులు రంగం సిద్ధం చేశారు. 150 కేంద్రాలకు గాను ఇప్పటికే 120 కేంద్రాలను ప్రారంభించారు. శాసనసభ ఎన్నికలు కావడం.. కోడ్ అమలులో ఉండడంతో ఆయా సంఘాల చైర్మన్లు, సొసైటీల సభ్యులు, అధికారులు తమ గ్రామాల్లో కేంద్రాలను ప్రారంభించారు. ఈ ఏడాది 2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారులు నిర్ణయించగా.. గన్నీ బ్యాగులు, తేమ శాతాన్ని కొలిచే యంత్రాలను కల్లాల వద్ద అందుబాటులో ఉంచారు. ఐకేపీ, జీసీసీ, సొసైటీ, మార్కెటింగ్ శాఖల ద్వారా విక్రయాలు జరిపేందుకు ఆయా శాఖల అధికారులు ఏర్పాట్లు చేసుకున్నారు. జిల్లావ్యాప్తంగా 1,15,119 ఎకరాల్లో రైతులు వరి పంట సాగుచేశారు. అయితే తుపాను కారణంగా తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి.

–భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 8
(నమస్తే తెలంగాణ)

- 2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు
- తడిసిన ధాన్యాన్ని ఆరబోసుకుంటున్న అన్నదాతలు
- ఆ ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని రైతుల డిమాండ్

మధ్య పేజీలో..



సమావేశంలో మాట్లాడుతున్న భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

# పార్టీ మారే ప్రసక్తే లేదు

- ప్రజల పక్షాన నిలబడి పోరాడతా..
- బీఆర్‌ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా
- విలేకరుల సమావేశంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

మధ్య పేజీలో..

జిల్లా మార్కెటింగ్ శాఖ కలెక్టర్ వీపీ గౌతమ్ ఆదేశాల మేరకు కొద్ది రోజుల క్రితమే జిల్లాలో 10 సీసీఐ కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఖమ్మం వ్యవసాయ మార్కెట్ పరిధిలో మూడు, మధిర ఏఎంసీ పరిధిలో మూడు, మద్దులపల్లి ఏఎంసీ పరిధిలో రెండు, నేలకొండపల్లి, వైరా ఏఎంసీల పరిధిలో ఒక్కోటి చొప్పన కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. వాటిలో ఇప్పటి వరకు 12,590 క్వింటాళ్ల పత్తి పంటను కొనుగోలు చేశారు. ప్రస్తుతం మార్కెట్ యార్డుల్లో పత్తి పంటకు గరిష్ట ధర క్వింటాకు రూ.6,300 పలుకుతోంది. సీసీఐ మాత్రం ఈ ఏడాది మద్దతు ధరను క్వింటాకు రూ.7 వేలు నిర్ణయించి పంటను కొనుగోలు చేస్తోంది.

*-ఖమ్మం వ్యవసాయం, డిసెంబర్ 8*

# సీసీఐ కొనుగోళ్లు @ 12 వేల క్వింటాళ్లు



- ఖమ్మంలో మందకొడిగా పత్తి కొనుగోళ్లు
- జిల్లా వ్యాప్తంగా 10 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- పంటకు సీసీఐ మద్దతు ధర క్వింటాకు రూ.7 వేలు

మధ్య పేజీలో..

# 'యూ డైస్'ను సకాలంలో పూర్తి చేయాలి




మాట్లాడుతున్న కలెక్టర్ వీపీ గౌతమ్

- వివరాలను ఏకీకృత జిల్లా సమాచార వ్యవస్థలో నమోదు చేయాలి
- డాటా క్యాప్చర్ ఫార్మేట్‌పై అవగాహన ఉండాలి: ఖమ్మం కలెక్టర్ వీపీ గౌతమ్

8వ పేజీలో

# ప్రజలు, అభిమానులతోనే నా పయనం

ఎల్లప్పుడూ అందుబాటులోనే ఉంటా
మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

3